

# సతీ రాజ రాజేశ్వరి

వారణాసి రామకృష్ణ

మొగుళ్లని దారిలో పెట్టడం ఓ కళ! పురాణాల్లో పతివ్రతలు మొగుళ్లని దారిలో పెట్టుకోవటం కోసం ఎన్నో కష్టాలు మొదట్లో కొన్ని పడ్డా చివరకి పెద్దగా శ్రమ పడకుండానే మొగుళ్లని దారిలో పెట్టుకునేందుకు గానూ రెండంచెల వ్యూహాన్ని రచించి సక్సెస్‌ఫుల్‌గా అమల్లో పెట్టిన ఘనత సతీరాజరాజేశ్వరికి దక్కుతుంది. ఈ ఆధునిక రాజరాజేశ్వరి కథలో పాయింట్లేమిటంటే...

రాజరాజేశ్వరికి పెళ్లయి వారం రోజులైంది. పెళ్లయిన మొదటిరాత్రి ఆమె భర్త అప్పారావు త్వరలోనే తిరుపతికెళ్లి తలనీలాలు సమర్పించే ప్రోగ్రాం ఒకటుందని చెప్పాడు. ఆ సంగతి గుర్తు చేస్తూ ఆమె "తిరుపతి కెళ్దాం అన్నారు! ఎప్పుడెళ్దాం?" అడిగింది. అప్పారావు ఆశ్చర్యంగా నోరు తెరిచి "తిరుపతా?" అన్నాడు.

"తిరుపతి వెళ్లి దేవుడి దర్శనం చేసుకుని వద్దామని ఆ రాత్రి అన్నారుగా!"

దానికతను మొహం చిట్లించి "నేనలా అనలేదే? కొంపదీసి కలేమైనా వచ్చిందా?" అమాయకంగా అంటుంటే ఆమె ఆశ్చర్యపోయింది.

ఇక ఇలాంటి చెదురుమదురు సంఘటనలే కాక బేజారు పుట్టించే బోలెడు సంఘటనలు చూసేసరికి ఎదిగిన అతని నిర్లక్ష్యపు లీలలు, ముదిరిన మతిమరుపు గోలలు రాజేశ్వరికి బాగా అర్థం అయ్యాయి.

నిజానికి అప్పారావు ఫ్లాష్ బ్యాక్‌ని కాస్త తిరగేసి చూస్తే జాతక కథలు, బేతాళ విక్రమార్క కథలు లెవెల్లో అప్పారావు మతిమరుపు కమ్ నిర్లక్ష్యపు మార్కు కథలంటూ అందరూ స్టోరీలు చెప్పుకొని నవ్వుకోవటం షరా మామూలే!

సదరు అప్పారా వోసారి ఆఫీసు క్యాంటీన్లో లంచ్ లాగిస్తూ మధ్యలోనే లేచి ఆందోళనగా "అరెరే! ఎంత పనయింది!" అన్నాడు.


ఆ కంగారుకి టేబిల్ మీదున్న

పళ్లాలన్నీ చెల్లాచెదురై టేబిల్ చండాలమైంది.

కొలీగ్స్ అందరూ హడలిపోయి లేచారు. ఈశ్వరీభాయి అనే ఆవిడ, తను తిన్న సాంబారు అన్నాన్ని తల్చుకుంటూ "ఏం జరిగింది సార్! కొంపదీసి సాంబారులో బల్లిగాని పడిందా?" వణికిపోతూ అడిగింది.

"అబ్బే అదేం లేదండీ! ఇవాళ లంచ్ బాక్స్ తెచ్చాను! ఈ సంగతి మర్చిపోయి క్యాంటిన్‌లో తింటున్నాను!" అంటూ కూల్‌గా చెప్పాడు.

అప్పారా వంతలా హామీ ఇచ్చినా ఆవిడ మనసులో శంకమాత్రం పోలేదు. దాంతో లంచ్ గుర్తొచ్చినప్పుడల్లా వాంతులయ్యాయి.



మళ్లీ మర్నాడు కూడా ఆఫీసుకొచ్చాక ఆవిడకి నాలుగుసార్లు వాంతులయ్యేసరికి ఆలస్యంగానైనా నెల తప్పాననుకుని ఈశ్వరీభాయి సిగ్గుతో, సంతోషంతో ముడుచుకుపోయింది.

అయితే, ఆవిడలాగే చాలామంది టాయిలెట్‌లో కెళ్లి ఆరోజు వాంతులు చేసుకున్న విషయం పాపం ఆవిడకి తెలీదు.

లంచ్‌టైంలో అప్పారావుని వాళ్ల క్యాంటిన్‌లో చూసిన కొలీగ్స్ ముందే అడగటం ఎందుకైనా మంచిదనుకుని, "ఇవాళ లంచ్ బాక్స్ తేలేదా?" అడిగారు.

"లేదు, గురూ! నిన్న ఈవినింగు ఇంటికి బాక్స్ తీసుకెళ్లటం మర్చిపోయాను!" అప్పారావు చెబుతుంటే ఆ రోజు ఉదయంనుంచి ఆఫీసంతా ఎందుకని అంత కంపుకొట్టిందో, చాలామందికి వాంతు లెందుకయ్యాయో అప్పటికి అర్థమైంది.

అయితే ఈ విషయం తెలిసి ఈశ్వరీభాయి మాత్రం వెక్కివెక్కి రోదించింది!

**"తాళాలు రేపు చూసుకోవచ్చును గానీ ఇంటికెళ్లండి సార్!" వాచ్‌మెన్ గట్టిగా అనేసరికి అప్పారావు నిరాశతో ఇల్లు చేరాడు. అయితే రోజూ లాగా రాజేశ్వరి ఎదురురాలేదు. వెతుకుతూ బెడ్రూంలోకెళ్లి చూసాడు. మొగుళ్లమీద కోపం వచ్చినపుడు పెళ్లాలు మంచానికి అడ్డంగా బోర్లా పడుకునే భంగిమలా రాజేశ్వరి మంచంమీద పడుకుని ఆవేశంతో శ్వాస ఎగబీలుస్తోంది!**

ఇంత బాక్‌ఫ్లాష్ ఘన హిస్టరీగల అప్పారావు ఆరోజు ఆఫీసు కెళ్తూ "రాజీ! ఇవాళ ఫస్ట్ షో సిన్మాకెళదాం!" అన్నాడు. దానికామె సమాధానం ఇవ్వకుండా మౌనంగా చూసింది. దాంతో అతనికి రోషం పొడుచుకువచ్చి గంభీరంగా ఫోజుపెట్టి "ఇవాళ ఐదుగంటలకల్లా ఇంటికొస్తాను! ఆరునూరైనా నూరు ఆరైనా మనిద్దరం ఫస్ట్ షో సిన్మాకెళ్తున్నాం!" వీరావేశంతో చెప్పాడు.

ఆఫీసుకెళ్లగానే సిన్మా ప్రోగ్రాం గురించి కాగితం మీదపెట్టి పెద్ద అక్షరాలతో రాసుకుని దాన్ని కళ్లద్దాల పర్సులో పెట్టేడు. పర్సుని టేబిల్ డ్రాయర్‌లో ఉంచి ఢబేల్‌మని శబ్దం చేస్తూ తాళాలు బిగించాడు.

ఆరోజు కొలీగ్స్ "ఏంటి అప్పారావ్? కళ్లజోడు పెట్టుకోకుండానే పనిచేస్తున్నావేంటి?" అని అడిగినప్పుడల్లా, నర్మ గర్భంగా నవ్వేసి "దీని వెన కో సిన్మాకథుంది!" అన్నాడు తల ఆడిస్తూ.

అంటే ఆ రకంగానూ గుర్తు తెచ్చుకునే ప్లాన్ వేశాడన్న మాట!

అయితే సాయంత్రం ఇంటి కెళ్లేముందు డ్రాయర్ తాళాలు కనిపించలేదు. దాంతో కంగారుగా ఫైళ్లన్నీ కిందామీదా పడేస్తూ మరీ వెతకసాగాడు.

రాత్రి ఏడున్నర టైంలో ఫైల్స్ గుట్టల వెనక ఏదో పెద్ద చప్పుళ్లవుతుంటే వాచ్‌మెన్ పరుగెత్తికొచ్చి దుడ్డుకర్రతో ఫైల్స్‌మీద బాదాడు.

ఆశ్చర్యంగా ఫైల్స్‌లోంచి అప్పారావు లేచి నిలబడడం చూసి వాచ్‌మెన్ బిత్తరపోయాడు. "ఏంటి సార్... మీరా? ఇంత రాత్రివేళ?" వాచ్‌మెన్ నిర్ఘాంతపోవడం చూసి, అప్పారావు "కంగారు పడకయ్యా...నేనే! డ్రాయర్ తాళాలు కనిపించడంలేదు!" అన్నాడు.

"తాళాలు రేపు చూసుకోవచ్చును గానీ ఇంటికెళ్లండి సార్!" వాచ్‌మెన్ గట్టిగా అనేసరికి అప్పారావు నిరాశతో ఇల్లు చేరాడు.

అయితే రోజూలాగా రాజేశ్వరి ఎదురురాలేదు. వెతుకుతూ బెడ్రూంలోకెళ్లి చూసాడు. మొగుళ్లమీద కోపం వచ్చినపుడు పెళ్లాలు మంచానికి అడ్డంగా బోర్లా పడుకునే భంగిమలా రాజేశ్వరి మంచంమీద పడుకుని ఆవేశంతో శ్వాస ఎగబీలుస్తోంది!

అప్పారావు వీపుమీద చెయ్యివేసి "ఏం రాజీ! ఒంట్లో బాలేదా?" ఆదుర్దాగా అడిగాడు. చివ్వున తలెత్తి చూసి ఛీ ఛీ! మార్నింగ్ ప్రామిస్ ఈవినెంగ్‌కి గుర్తుండి చావదా?" అంది.

"ఎవరికి?"ఆశ్చర్యంగా అప్పారావు అనేసరికి తాచులాగా చివ్వునలేచి 'ఇంకెవరికి? మీకే! ఇప్పుడా ఇంటికి రావటం?" కోపంగా అన్నది.

"వచ్చేముందు తాళాలు కనిపించలేదు రాజీ! వాటిని వెతకటంతో ఆలస్యం అయింది!"

వెధవ తాళాలు రేపైనా వెతుక్కోవచ్చు. తొందరగా ఇంటికొస్తే మీ సొమ్మేం పోతుంది?"

"అదేలా రాజీ! తాళాలు లేకపోతే కళ్లద్దాల

## మీరేమయ్యారు?

కొత్తరకం డ్రెస్సింగులతోటీ, ఎక్స్‌పోజింగ్‌తోటీ ప్రేక్షకులను ముగ్ధులను చేసిన సాక్షిశివానంద్, లైలా- ఇద్దరూ చిరునామా లేకుండా పోయారట. సాక్షి ఇంటికి ఫోన్ చేస్తే ఎప్పుడూ ఎంగేజ్ వస్తుందట. అదృష్టం కొద్దీ కలిసినా "సాక్షి ఇంట్లో లే"దనే పాఠమే వినిపిస్తూందిట. ఆమెకు అడ్వాన్సిచ్చిన నిర్మాతలకిదంతా ఏమిటో అర్థం కావడం లేదు. అందుకని అంతా గోలగోలగా వుందట. ఇక లైలా సంగతేమిటంటే, లైలా పెళ్లాడి స్థిరపడిపోయిందని అంటున్నారు. 'నువ్వే కావాలి' చిత్రంలో ఓ పాటలో కనిపించిన లైలా మళ్లీ తెలుగు చిత్రాల్లో అవకాశాల కోసం హైదరాబాదుకు మకాం మార్చిందని మరికొందరంటున్నారు. కానీ ఏ చిత్రం మాటింగులోనూ కనిపించడం లేదు. అయినా దాక్కుంటే ఎలా? అసలే విపరీతమైన పోటీని పరిశ్రమ ఎదుర్కుంటూంది కదా! వీళ్లిద్దరూ అందగత్తెలే కాబట్టి మరికొన్ని రోజులు వెలిగే ప్రయత్నం చేయాలని కొందరు అభిమానులు బాధపడుతున్నారు. మరి వింటున్నారా ఇద్దరూ?

ఎన్.



వర్సు తీసేదెలా? అందులో రాసుకున్న కాగితం బైటపడేదెలా?"

"కాగితంమీద రాసుకున్నారా? ఓహో! అయితే సిన్మా ప్రోగ్రాం సంగతి రాసుకున్న విషయమూ మర్చిపోయారన్నమాట!" భార్య అనగానే అప్పారావుకి సిన్మా సంగతి గుర్తొచ్చి నాలుక కరుచుక్కొని, వెంటనే ఆమె కోపం చూసి భయంగా "సరే పద పద! సెకండ్ షోకి వెళదాం!" అంటూ బైటికి తీసుకెళ్లాడు.

ఇద్దరూ హోటల్‌లో భోజనం చేసి సెకండ్‌షో సిన్మా కెళ్లారు.

సిన్మా సగం కూడా కాకుండానే అప్పారావుకి తలనొప్పి వచ్చింది. భార్య వంక చూసి, "వెధవ సిన్మాలు! ఏం బాగోలేవు... ఎందుకు తీస్తారో ఏమో!" అన్నాడు.

ఆమె సమాధానం చెప్పకుండా సీరియస్‌గా సిన్మా హాలులో లీనమైంది! సిగరెట్ కాల్చుకుందామనుకుని బాల్కనీలోకి నడిచాడు. సగంలో లేచి వస్తున్న అప్పారావుని గేట్‌కీపరు ఆనందంగా చూస్తూ.

"ఏంది సారూ! మీక్కూడా సిన్మా బోర్ లేస్తుంది కదూ!" అడిగాడు.

"అవునయ్యా! తలనొప్పి దంచేస్తోంది" అనగానే గేటుకీపర్‌లో హుషారు పెరిగింది. ఈ సిన్మాలో నటించిన హీరోకి, అతని అభిమాన హీరోకి అస్సలు పడదు. దాంతో ఈ బోరు సిన్మాని ప్రతిరోజూ చూడలేక మానలేక తనెలా వర్రీ అవుతున్నది విజృంభించి వివరించాడు.

అప్పారావు ఓపికగా అంతా వినేసి సిగరెట్ పారేస్తూ లోనికెళ్లబోతుంటే గేటుకీపరు చెయ్యి అడ్డం పెట్టి "గదేంది సారూ! అంతా ఇన్నాంక మళ్ల గా చెత్త ఫిల్మ చూస్తరా? ఇంటికి పొయ్యి హాయిగా పండండి సార్! అనొసరంగా నిద్రెందుకు ఖరాబు చేస్కుంటారు?" కాస్తంత కోపంగా బెదిరిస్తున్నట్టు అనేసరికి; అప్పారావు నవ్వేస్తూ, "నిజమే సుమా! సిన్మా కథ మొత్తం చెప్పి న న్నీ బోరునుంచి రక్షించావు!" అంటూ స్కూటరెక్కి ఇంటి కొచ్చేశాడు.

తీరాచూస్తే ఇంటికి తాళం! ఇంత రాత్రి పూట రాజీ ఎక్కడికెళ్లిందబ్బా? చుట్టుపక్కల వాళ్లని లేపి మరీ వాకబు చేశాడు. హడలిపోతూ తెలిసిన వాళ్ల ఇళ్లకి ఫోన్ చేశాడు.

ఇంతలో రాజేశ్వరి హడావిడిగా ఆటో దిగింది.

ఆమెని కోపంగా చూసి "ఇంత రాత్రిపూట ఎక్కడికెళ్లావు రాజీ? నీకోసం ఎంత గాభరా పడుతున్నానో తెలుసా?" కేకలేశాడు.

ఆమె సమాధానం ఇవ్వకుండా గుర్రుగా చూసి "ఇంటి తాళాలు ఇటివ్వండి!" అంది కోపంగా.

"ఆఁ...తాళాలు నా దగ్గరే ఉన్నాయా?" అంటూ అప్పారావు జేబులోంచి తాళాలు తీసిస్తూ "ఇందాకట్నుంచి ఇవి పోయాయనుకున్న ఆఫీసు తాళాలు అనుకుంటున్నానే!" అన్నాడు చిరచిరలాడుతూ.

రాజేశ్వరి తాళం తీసి లోనికెళ్లినా అప్పారావు మాత్రం బైటే నిలబడి "ఇంతసేపూ ఎక్కడి కెళ్లొస్తున్నావని అడుగుతున్నా పలకవేంటి?" గట్టిగా అరిచాడు.

"నరకాని కెళ్లొస్తున్నాను!" ఆమె రుసరుసలాడుతూ దుఃఖం తన్నుకురాగా ఏడుస్తూ తలుపులు ధఢేల్‌మని వేసుకుంది.

"పొరబాటు చేసికూడా ఆ విసురేంటి?". నిర్ఘాంతపోతూ అప్పారావు అక్కడే నిలబడ్డాడు.

డిమ్‌లైట్‌లో పడుకున్న రాజీ తన కాపురం ఎలా డిమ్‌లోంచి డ్రీమ్ సీక్వెన్స్‌లా అవుతుందానని ఆలోచించసాగింది!

మర్నాడు సాయంత్రం అప్పారావు ఇంటికి ఠంచనుగా ఐదుకొట్టేసరికల్లా వచ్చాడు. అయితే ఇంటి తాళం అతన్ని వెక్కిరిస్తూ ఆహ్వానించింది. ఏం చెయ్యాలో అర్థంగాక ఆందోళన పడుతూ రోడ్డు మీద కాలక్షేపం చేశాడు.

చీకటయ్యాక రాజేశ్వరి కోపంగా ఆటోదిగి, "అదేంటండి! నన్ను కూరల మార్కెట్‌కి రమ్మని మీరేమో ఇక్కడున్నారు?" రుసరుసలాడింది.

"కూరల మార్కెట్టుకా? నేను రమ్మన్నానా?" అప్పారావుకి మొదటిసారి కళ్లు తిరిగాయి.

"సరే వస్తే వచ్చారు! తాళాలు తీసి కాస్త కాఫీ అయినా కలపకపోయారా?"


"తాళాలు నా దగ్గరెక్కడున్నాయి?" హడలిపోతూ జేబులు వెతికాడు.

"భలేవారే! ఇంటి తాళాలు గులాబీ పాదు మొదట్లో రహస్యంగా దాచాను. ఇకపై ఎవరు ముందు వస్తే వాళ్లు తాళాలు తీసుకోవచ్చని నిన్న రాత్రే చెప్పారుగా!" నమ్మకంగా అన్నది.

"ఏమిటి! తాళాలు గులాబీ పాదులో దాచమన్నానా?" బుర్ర గోక్కుంటూ అప్పారావు వణికిపోయాడు.

ఇంట్లో కెళ్లాక రాజేశ్వరి కాఫీ ఇస్తున్నట్టుగా ఇచ్చి అతని చొక్కామీద ఒలకబోసింది. చొక్కా తుడుస్తున్ననెపంతో ఒళ్లంతా తడిమి అతని జేబులో పొడవాటి వెంట్రుకల చుట్ట బయటకి లాగి, "అమ్మనాయనోయ్! ఇదెవరి జుత్తండీ! మీరసలు ఆఫీసునుంచి తిన్నగా వస్తున్నారా లేక ఇంకెక్కడ్నించైనా వస్తున్నారా?" అరుస్తూ అడిగింది.

అప్పారావుకి దిమ్మ తిరిగింది. తన జేబులో అంత పొడుగు వెంట్రుకలు ఎలా వచ్చాయో అస్సలు అర్థం కాలేదు. ఆ షాక్‌లోంచి తేరుకోక ముందే, "ఇదేంటి? బనీను నిండా కాటుక మరకలు! వీపు మీదంతా తిలకం బొట్లు! సందేహం లేదు. మీరు బాగా మారిపోయారు. నన్ను అన్యాయం చేసి పక్కదార్లు పట్టారు!" గట్టిగా శోకాలు పెట్టింది.




అక్కడితో ఊరుకోక "ఇప్పుడు నా కర్థమైంది! ఆ రోజు రాత్రి సెకండ్‌షోలో నన్ను వదిలేసి మీరెక్కడెక్కడో తిరిగేసి పైగా నన్ను నిలదీశారు! అమ్మో! అమ్మో! ఎంత నటన! మీ మతిమరుపు నటన! మీ నిర్లక్ష్యపు ధోరణి నటన! అసలే మీరా పెద్ద నటుడు!" పెద్ద పెద్ద కేకలతో అరుస్తుంటే అప్పారావు మెదడులో విద్యుద్ఘాతం! మతి మరుపు కండరాలు 'ఫట్' మని తెగిన శబ్దం!!

ఆ తర్వాత అప్పారావు బుర్రకి పెళ్లాం పెట్టిన అనుమానం అనే షాకులు బ్రహ్మాండంగా పనిచేశాయి! ఆర్నెల్లు తిరిగే సరికి అప్పారావు ఇప్పుడు అచ్చంగా ఆదర్శమొగుడు! రాజరాజేశ్వరి మెచ్చుదగ్గ ఉత్తమ ఇల్లాలు!! ■